# ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఆర్‌కే కళాశాలలో బతుకమ్మ వేడకలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ



ఎస్‌ఆర్‌కే కళాశాలలో బతుకమ్మ వేడుకలు

కామారెడ్డి/రామారెడ్డి, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని ఆర్‌కే, ఎస్‌ఆర్‌కే, సాందీపని డిగ్రీ కళాశాలల్లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌కే కళాశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇందూప్రియ హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సదాశివనగర్ జూనియర్ కాలేజీలో విద్యార్థినులు బతుకమ్మలను అందంగా పేర్చి ఒక చేట చేర్చి ఆడారు. అనంతరం స్థానిక కుంటలో నిమజ్జనం చేశారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండీ అజ్మల్‌ఖాన్, లెక్చరర్లు మల్లయ్య, ప్రకాశ్, రమేశ్, చంద్రశేఖర్, సుధాకర్, రాజేందర్, లక్ష్మి, లింబవ్వ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని ఫ్రోబెల్స్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ఎస్పీ సింధూశర్మ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్ బ్యాడ్మింటన్‌లో క్రీడాకారులకు మెళకువ, ఫిట్నెస్ చాలా ముఖ్యమని అన్నారు. ఈ క్రీడా ద్వారా ఉన్నత విద్యలో, సెంట్రల్ ఉద్యోగాల్లో అవకాశాలు పొందవచ్చన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు లోయపల్లి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి వీవీ.రమణ, ఉపాధ్యక్షుడు దుర్గయ్య, వీరభద్రరావు, రవీంద్ర కుమార్, కమల్ కుమార్, శ్యాం, తిరుపతి, నారాయణరెడ్డి, బయన్న, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, రాజేశ్వర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్

నస్రుల్లాబాద్, అక్టోబర్ 5 : రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. బీర్కూర్ శివారులోని పంటలను ఆయన రైతులతో కలిసి శనివారం పరిశీలించారు. దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఏఈవో మీన, రైతులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

మాచారెడ్డి, అక్టోబర్ 5 : మండలంలోని చుక్కాపూర్‌లో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా శనివారం పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. పాల్వంచ మండలంలోని భవానీపేటతండాకు చెందిన బానోత్ రాములు పీడీఎస్ బియ్యాన్ని గ్రామాల్లో తిరిగి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ ఎక్కువ ధరకు విక్రయిస్తాడనే సమాచారం మేరకు దాడి చేశామన్నారు. రాములు వద్ద నుంచి రెండు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. పీడీఎస్ బియ్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓటర్ నమోదుపై అవగాహన



ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తపస్ సభ్యులు

బాన్సువాడ, అక్టోబర్ 5 : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై తపస్ సభ్యులు శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్, కిష్టయ్య, నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం వితరణ



రథాన్ని వితరణ చేసిన న్యాయవాది రాజాబాబుగౌడ్

భిక్కనూరు, అక్టోబర్ 5 : మండల కేంద్రానికి చెందిన న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్ నానమ్మ, తాతయ్య గాలమ్మ, శివరాజగౌడ్ జ్ఞాపకార్థం భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీకి వైకుంఠ రథాన్ని విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్‌గౌడ్, కుటుంబ సభ్యులు, నాయకులు దయాకర్‌రెడ్డి, సుబ్బారావు, సిద్ధరాంలు అశోక్, బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ

కామారెడ్డి, అక్టోబర్ 5 : తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం పట్టణంలో శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం వరద బాధితుల కోసం విరాళాలు సేకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విరాళం అందజేశారని అన్నారు. విరాళాలు సేకరించిన తర్వాత సీఎం సహాయ నిధికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం అధ్యక్షుడు సొంటెం సాయిలు, సొంటెం రాజలింగం యాదవ్, అన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, శంకర్‌గౌడ్, వడ్ల వెంకన్న, కిషన్, దేవరాజ్, శ్యాం, గడ్డం శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

భిక్కనూరు, అక్టోబర్ 5 : భిక్కనూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాత రాజు శనివారం మండలం కేంద్రంలో ఎంపీ సురేశ్ షెట్కర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్‌గా స్వామి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టీపీపీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, భిక్కనూరు, దోమకొండ ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి, లక్ష్మీకాంతరావు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన బీర్కూర్ గ్రామానికి చెందిన మసిని నగేశ్, నర్మద, శ్రీకాంత్‌ను సన్మానించారు.

– నస్రుల్లాబాద్, అక్టోబర్ 5

## వన్యప్రాణి వారోత్సవాలు



నడిమి తండాలో అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారులు

రాజంపేట్, అక్టోబర్ 5 : రాజంపేట మండలం నడిమి తండా, ఇనాం తండాలో వన్యప్రాణి వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి అటవీ శాఖ క్షేత్ర అధికారి రమేశ్ మాట్లాడుతూ.. అడవుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని అన్నారు. జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరమని అన్నారు. కార్యక్రమంలో ఆయా తండాల మాజీ సర్పంచులు వినోద్, సెక్షన్ అధికారి బాలు, ప్రమీల, శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

బీబీపేట్, అక్టోబర్ 5 : మండలంలోని తుజాల్‌పూర్‌లో విద్యుత్ స్తంభానికి అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'పిచ్చిమొక్కలను తొలగించండి' శీర్షికన శనివారం ప్రచురితమైన కథనానికి కామారెడ్డి డివిజినల్ ఇంజినీర్(డీఈ) బీఎన్‌కే.చక్రవర్తి స్పందించారు. తుజాల్‌పూర్ గ్రామ శివారులో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు అల్లుకున్న పిచ్చిమొక్కల తీగలను తొలగింపజేయించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమస్యను పరిష్కరించినందుకు రైతులు, గ్రామస్తులు డీఈకి కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటస్వామికి ఘన నివాళి



కలెక్టరేట్‌లో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, అక్టోబర్ 5 : కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని అధికారికంగా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయంలో వెంకటస్వామి చిత్ర పటానికి కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సింధూశర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, ఏఆర్ డీఎస్పీ యాకుబ్ రెడ్డి, పోలీసు సిబ్బంది, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, యువజన సంక్షేమ అధికారి జగన్నాథ్, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

లింగంపేట, అక్టోబర్ 5: ఎల్లారెడ్డి మండలంలోని మీసన్‌పల్లి గ్రామానికి చెందిన గిరిజన మహిళ 108 అంబులెన్స్ వాహనంలో ప్రసవించినట్లు లింగంపేట 108 సిబ్బంది శనివారం తెలిపారు. మీసన్‌పల్లికి చెందిన ఈశ్వరి పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సకాలంలో అక్కడికి చేరుకొని ఎల్లారెడ్డికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలో ఆడ శిశువుకు జన్మనిచ్చిందని తెలిపారు. వెంటనే స్పందించి సుఖ ప్రసవం చేసిన 108 అంబులెన్స్ పైలట్ తరుణ్, ఈఎంటీ సత్యంకు మహిళ కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ఎల్లారెడ్డి బల్దియా చైర్మన్

ఎల్లారెడ్డి, అక్టోబర్ 5: ఎల్లారెడ్డి బల్దియా పరిధిలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ నూతన చైర్మన్ పద్మ శ్రీకాంత్ తదితరులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కోరారు. ఈ మేరకు వారు శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎల్లారెడ్డిలో బస్టాండ్ నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దసరా పండుగ సందర్భంగా కేటాయించి, లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నీలకంఠం, నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, తిరుపతి, పోచయ్య తదితరులు ఉన్నారు.

# సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం



మద్నూర్‌లో సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

మద్నూర్, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో సోయా కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం క్వింటాలు సోయాలకు రూ.4,892 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హన్మాండ్లు స్వామి, శ్రీనూ పటేల్, సాయిలు, రాంపటేల్, వట్నాల రమేశ్, అమూల్, రవి, గోపి, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత..**

నిజాంసాగర్, అక్టోబర్ 5: మండలంలోని గోర్గల్ గ్రామానికి చెందిన అన్నపూర్ణకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అచ్చంపేటలో అందజేశారు. స్థానిక అతిథి గృహంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు తెలుసుకొని, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మల్లికార్జున్, ఏవో అమర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంతో అధిక లాభాలు



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం రమేశ్‌బాబు

గాంధారి/ రామారెడ్డి, అక్టోబర్ 5: పొలాల్లో ఫిష్ పాండ్‌లు ఏర్పాటు చేసుకొని చేపలు పెంచడంతో రైతులు అధిక లాభాలను పొందవచ్చని ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు అన్నారు. గాంధారిలోని రైతు వేదికలో ఐకేపీ ఆధ్వర్యంలో చేపల పెంపకంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ.. చాలా మంది రైతులు తమ పొలాల్లో చేపలను పెంచుతూ.. అధిక ఆదాయాన్ని పొందుతున్నారని తెలిపారు. చేపల పెంపకం యూనిట్ కోసం ప్రభుత్వం 30 శాతం రాయితీపై రుణాలు అందిస్తున్నదని, ఆసక్తి ఉన్నవారు గ్రామ సమాఖ్య భవనంలో వివరాలను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రవికాంత్, ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీఎం గంగరాజు, సీసీలు కాంత్‌రెడ్డి, రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. సదాశివనగర్‌లోని రైతువేదికలో చేపల పెంపకంపై మహిళా సమాఖ్య సభ్యులు, రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం రమేశ్‌బాబు, ఎల్డీఎం రవికాంత్, ఏపీఎం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత ఉన్న పనులను చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట, అక్టోబర్ 5: గ్రామీణ ప్రాంతాల్లో ప్రాధాన్యత ఉన్న పనులను ముందుగా చేపట్టాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయా గ్రామాల ఉపాధి హామీ పథకం క్షేత్ర, సాంకేతిక సహాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టే పనులను ఇప్పటికే గ్రామ సభలు నిర్వహించి గుర్తించినట్లు తెలిపారు. గుర్తించిన పనుల్లో ప్రజలకు ఉపయోగ పడే పనులకు ప్రాధాన్యత ఇచ్చి ముందుగా చేయించాలని క్షేత్ర సహాయకులకు సూచించారు. కూలీల సంఖ్య తగ్గకుండా చూడాలన్నారు. సమావేశంలో ఉపాధి హామీ పథకం ఏపీవో, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## బీఎస్‌కే సభకు తరలిన రైతులు

గాంధారి, అక్టోబర్ 5: కామారెడ్డిలో శనివారం నిర్వహించిన భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర మహాసభకు మండలం నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీతోపాటు రైతు భరోసా డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.



కామారెడ్డి తరలివెళ్తున్న రైతులు

## కాంగ్రెస్ నుంచి అరవింద్ సస్పెన్షన్

### పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడి

పెద్దకొడప్‌గల్, అక్టోబర్ 5: సౌదాగర్ అరవింద్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ పెద్దకొడప్‌గల్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి తెలిపారు. పెద్దకొడప్‌గల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. అరవింద్‌ను పార్టీ పెద్దలు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమించడం సరికాదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అరవింద్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని ఆరోపించారు. అతడు కాంగ్రెస్ కోసం ఏనాడూ పనిచేయలేదన్నారు. నాయకులు మల్లప్ప పటేల్, శ్యామప్ప పటేల్, సంజీవ్, నాగిరెడ్డి, పండరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

లింగంపేట, అక్టోబర్ 5: గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ఎంపీడీవో నరేశ్ పంచాయతీ సిబ్బందికి సూచించారు. మండలంలోని శెట్పల్లి, మెంగారం, బోనాల్ తదితర గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన శనివారం పరిశీలించారు. రోడ్లను శుభ్రం చేయడంతో పాటు చెత్తను తొలగించాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనవెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## స్టీల్ బ్యాంక్‌లను ఏర్పాటుచేయాలి

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 5: ప్లాస్టిక్ నిర్మూలనే ధ్యేయంగా గ్రామాల్లో స్టీల్ బ్యాంక్‌లను ఏర్పాటుచేయాలని ఎంపీవో ప్రకాశ్ సూచించారు. మండలంలోని మలయ్యపల్లి గ్రామస్తులు, ఐకేపీ బృందంతో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటుచేసి శుభకార్యాలకు కావాల్సిన వస్తువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. దీంతో ప్లాస్టిక్ వినియోగం చాలావరకు తగ్గుతుందన్నారు. ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజయ్య, ఐకేపీ సీసీ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

WANTED PLOTS
★ హైదరాబాద్, ... No Brokers. 9553973999 / 6303049720.
NT-336725-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన విధంగా క్షుణ్ణంగా విచారించి కొనుగోలు ... ప్రకటనదారు చెబుతున్న లేదా చేస్తున్న క్లెయిమ్‌లకు నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 6వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, అక్టోబర్ 5: ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వరద పెరగడంతో శనివారం సాయంత్రం నాలుగు గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 6వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నదని, వరద గేట్ల ద్వారా 20వేల క్యూసెక్కులు, ప్రధాన కాలువ ద్వారా రెండు వేల క్యూసెక్కుల చొప్పున మొత్తం 22 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 1405.00 అడుగుల (17.802 టీఎంసీలు)కు గాను ప్రస్తుతం 1404.94 అడుగుల(17.715 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నదని ఆయన వివరించారు.



ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

## కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ



చెక్కును అందజేస్తున్న హన్మంత్‌షిండే

నిజాంసాగర్, అక్టోబర్ 5: మండలంలోని నర్సింగ్‌రావుపల్లికి చెందిన బిట్ల పండరి ఇటీవల మరణించాడు. అతడికి బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉన్నది. దీంతో పార్టీ తరపున రూ.రెండు లక్షల బీమా మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మృతుడి తండ్రి గంగారామ్‌నకు శనివారం అందజేశారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దుర్గారెడ్డి, గైని విఠల్, మనోహర్, రమేశ్ గౌడ్, సుదర్శన్‌రెడ్డి, సాయిలు, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 5: తప్పిపోయిన వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైందని ఏఎస్సై ఉమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పల్లె పద్మారావు(47) గతనెల 27వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య నీలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాండూర్ గ్రామ సమీపంలోని పోచారం ప్రధాన కాలువ మెట్లపై చెప్పులు ఉన్నట్లు తెలియడంతో పద్మారావు కుటుంబ సభ్యులు వెళ్లి చూశారు. అవి పద్మారావు చెప్పులు అని గుర్తించారు. దీంతో కాలువ వెంట వెతుకగా.. ఓ ప్రదేశంలో తుమ్మ చెట్లకు చిక్కుకున్న మృతదేహం లభించింది. జాలర్ల సాయంతో మృతదేహాన్ని బయటికి తీయించగా.. అది పద్మారావుగా గుర్తించారు. శవం పూర్తిగా కుళ్లిపోయి ఉండడంతో అక్కడే పంచనామా నిర్వహించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు కుమార్తెలు శిల్ప, శిరీష ఉన్నారు.

## ఇద్దరికి డెంగ్యూ

నిజాంసాగర్, అక్టోబర్ 5: మండల కేంద్రంలో ఇద్దరికి డెంగ్యూ సోకిందని గ్రామస్తులు తెలిపారు. జ్వరంతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించుకోగా.. డెంగ్యూ అని నిర్ధారణ అయ్యిందన్నారు. వారు ప్రస్తుతం దవాఖానలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. దోమల బెడదను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.